క్లుప్తంగా

ఆకుమచ్చ తెగులుపై అప్రమత్తంగా ఉండాలి



బొప్పాయి పంటను పరిశీలిస్తున్న విస్తరణాధికారి ధనలక్ష్మి

మద్దిపూడి: ఆకుమచ్చ తెగులుపై బొప్పాయి రైతులు అప్రమత్తంగా ఉండాలని ఉద్యాన విస్తరణాధికారి బి.ధనలక్ష్మి తెలిపారు. మండలంలోని గుండ్లసముద్రం గ్రామంలో బొప్పాయి పంటను సోమవారం ఆమె పరిశీలించి రైతులకు సూచనలిచ్చారు. ఆకుమచ్చ నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు, స్ట్రెప్టోసైక్లీన్ 1 గ్రాము మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అలాగే పూత సమయంలో సూక్ష్మ పోషకాల మిశ్రమం 4 గ్రాములు, బోరాన్ 1.2 గ్రాములు కలిపి చెట్లపై పిచికారీ చేయాలని చెప్పారు. వీఏఏ రఘువీర్, రైతులు పాల్గొన్నారు.

పొగాకు బ్యారన్ దగ్ధం



కాలిపోతున్న పొగాకు బ్యారన్

జరుగుమల్లి: ప్రమాదవశాత్తు పొగాకు బ్యారన్ దగ్ధమైన సంఘటన దావగూడూరులో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. రైతు కంచర్ల శ్రీనివాసులుకు చెందిన పొగాకు బ్యారన్‌లో అల్లుడు కర్ర జారి మొద్దు గొట్టంపై పడటంతో మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోగా బ్యారన్ పూర్తిగా కాలిపోయిందని, రూ.10 లక్షల మేర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.

అంబేడ్కర్‌వాదుల సభ కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు

టంగుటూరు: ఈ నెల 26న ఒంగోలులో నిర్వహించనున్న అంబేడ్కర్‌వాదుల మహాసభ కరపత్రం టంగుటూరు సెంటర్లో దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో దళిత ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తులిబిల్లి అశోక్‌బాబు, పేరం సత్యం, తదితరులు పాల్గొన్నారు.

అనివేటి మండప నిర్మాణానికి విరాళం



విరాళం నగదు అందజేస్తున్న కుటుంబ సభ్యులు

కందుకూరు: అంకమ్మతల్లి ఆలయ అనివేటి మండప నిర్మాణానికి దివంగత గాలి కామేశ్వరరావు జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని ఇందిరాదేవి కుమారులు గాలి వెంకట రామకృష్ణ - సుగుణ, వెంకట రామకృష్ణ - శారదాదేవిలు రూ.50,001 విరాళం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మంచిరాజు మురళీమోహన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ అంకమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సహకరించిన వారికి, వారి కుటుంబసభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయన్నారు.

టంగుటూరు తహసీల్దార్‌గా కుంటుంబరావు



తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న రెవెన్యూ సిబ్బంది

టంగుటూరు: మండల తహసీల్దార్‌గా వీబీ కుంటుంబరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఎన్నికల సాధారణ బదిలీల్లో భాగంగా పల్నాడు జిల్లా ఎడ్లపాడు మండలం నుంచి టంగుటూరులో నియమితులయ్యారు. ఈ సందర్భంగా డీటీ శ్రీనాథ్, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్సై



సీఎస్‌పురం(పామూరు): సీఎస్‌పురం ఎస్సైగా బి.ప్రేమ్‌కుమార్ ఆదివారం రాత్రి బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని చర్యలు చేపడతామని ఇందుకు ప్రజలు సహకరించాలన్నారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఒంగోలు ఎస్‌బీ నుంచి ప్రేమ్‌కుమార్ సీఎస్‌పురంరాగా, ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న పి.అనిల్‌కుమార్ గుంటూరుజిల్లాకు బదిలీపై వెళ్లారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సురేష్



స్థల దాతలను సన్మానిస్తున్న మంత్రి

జరుగుమల్లి: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగనన్న పాలన కొనసాగుతోందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కొండపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని వావిలేటిపాడు–జమ్ములపాలెం మధ్య 2.6 కి.మీ మేర రూ 2.75 కోట్లతో నిర్మిస్తున్న రోడ్డుకు మంత్రి సురేష్ శంకుస్థాపన చేశారు. మంత్రి స్వయంగా జేసీబీ నడిపి రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం గ్రామంలో రూ.43.60 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, రూ.17.67 లక్షలతో నిర్మించిన జగనన్న పాల వెల్లువ మహిళా సహకార సంఘం భవనాన్ని, రూ.20.80 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను, రూ.20.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.

ఇంటిగ్రేటెడ్ భవన సముదాయానికి భూమిని విరాళంగా అందించిన వావిలేటిపాడు వాస్తవ్యులు బత్తిన అరుణకుమారి, జరుగుమల్లి మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బత్తిన మదన మనోహరరావు, బత్తిన విశ్వనాథరావును మంత్రి ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో సర్పంచి పాలేటి వెంకటరత్నం, మండల జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, టంగుటూరు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, సర్పంచులు కసుకుర్తి పున్నారావు, చెన్నారెడ్డి రామ్మూర్తి, సోము సుబ్బారెడ్డి, కొండాబత్తిన కృష్ణయ్య, ఏజెర్ల ఇక్కయ్య, నాయకులు కనపర్తి శేషారెడ్డి, మారెడ్డి జయరామిరెడ్డి, కుందా చెంచిరెడ్డి, నల్లపురెడ్డి భాస్కరరెడ్డి, బల్లాల అనిల్‌రెడ్డి, చుండూరి సురేష్, చుండి శ్రీనివాసరావు, పల్లా అనూరాధ, చింతల ఆదినారాయణ, కొర్రకూటి వెంకటేశ్వర్లు, చాగంటి ప్రసాద్, కంచర్ల ప్రసాద్, పోటు శ్రీనివాసరావు, కాకర్లమూడి సురేష్, దగ్గుమాటి శ్రీనివాసరావు,స్వర్ణహరిబాబు, పుట్టా సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్

కనిగిరిపై మళ్లీ జెండా ఎగరేద్దాం

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ
- టీడీపీ నేతల ప్రచారాన్ని తిప్పికొట్టండి

పామూరు: వైఎస్సార్ సీపీ కుటుంబసభ్యులంగా ఒక్కటిగా పనిచేసి రానున్న ఎన్నికల్లో మరోసారి కనిగిరి కొండపై వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేద్దామని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి అధ్యక్షతన ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ మాట్లాడుతూ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, సచివాలయ కన్వీనర్లు సీఎం జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, పథకాల ద్వారా పేదలు పొందిన లబ్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీ, కులం, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అందించిన ఏకైక సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. ప్రతి ఒక్కరికీ సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో నియోజకవర్గంలో సుమారు 20 వేల మందికిపైగా పేదలకు నివేశనా స్థల పట్టాలు పంపిణీ చేయడంతో పాటు కాలనీల మంజూరు చేయించడం, రిజిస్ట్రేషన్లు చేసి పూర్తి హక్కులు కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైఎస్సార్ సీపీదే విజయమని, అందుకు అందరం సిద్ధమన్నారు.

విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యరంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. విద్యారంగానికి బడ్జెట్‌లో10 శాతం నిధుల కేటాయింపే ఇందుకు నిదర్శనమన్నారు. చిన్నారులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు, ధనిక, పేద తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరికీ ఉన్నత విద్య అందించేందుకు నాడు–నేడుతో పాఠశాలల ఆధునీకీకరణ, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం, రానున్న ఏడాది నుంచి ఐబీ విధానం అమలు చేస్తున్న ఏకైక సీఎం జగన్ అన్నారు. ప్రభుత్వం అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, విదేశీ విద్యా దీవెన, జగనన్న కానుక, గోరుముద్ద పథకాలతో పేదల విద్యకు బాసటగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నిలుస్తోందని ఇది ప్రజలకు వివరించాలన్నారు. వైద్య రంగంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టడంతో పాటు ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం చేయించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రతి జిల్లాకు వైద్యశాల ఏర్పాటు చేస్తూ ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్య సాధన దిశగా సీఎం పనిచేస్తున్నారన్నారు.

టీడీపీ అసత్య ప్రచారాలు తిప్పికొట్టండి

ఎన్నికల వేళ టీడీపీ నాయకుల అసత్యప్రచారాలు, జిమ్మిక్కులు పట్టించుకోవవద్దని, వాటిని దీటుగా తిప్పికొట్టాలన్నారు. టీడీపీ వారికే కండువాలు కప్పి వైఎస్సార్ సీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారని అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందిన టీడీపీ వారే గుట్టుగా వైఎస్సార్ సీపీకి ఓటు వేసి సీఎం జగన్ రుణం తీర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైస్ ఎంపీపీ షేక్.రషీద్, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీలు వెలిగండ్ల గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి మడతల కస్తూరిరెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, ఎం అనంతరెడ్డి, ఎ.సత్యంరెడ్డి, కొత్తూరి రవిబాబు, మాజీ జెడ్పీటీసీ మెడబలిమి గురవయ్య, కే.వెంకటరత్నం, పిన్నిక రత్తయ్య, ఎస్.మాల్యాద్రి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్‌లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అంటేనే నమ్మకం.. భరోసా..



మంత్రి సురేష్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన ఊళ్లపాలెం గ్రామస్తులు



పాకల గ్రామస్తులు

- రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్
- టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి 70 కుటుంబాలు చేరిక

సింగరాయకొండ(మద్దిపూడి): వైఎస్సార్ సీపీ అంటే ప్రజలకు నమ్మకం, భరోసా అని, ఈ నేపథ్యంలోనే పార్టీలోకి భారీగా చేరుతున్నారని రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో పార్టీలోకి చేరికలు ఉంటాయని, నియోజకవర్గంలో టీడీపీ తుడిచిపెట్టుకుపోతుందని చెప్పారు. సోమవారం సింగరాయకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద ఊళ్లపాలెం, బింగినపల్లి, పాకల గ్రామాలకు చెందిన 70 కుటుంబాలు టీడీపీని వీడి మంత్రి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. మంత్రి సురేష్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీపై నమ్మకంతో ఊళ్లపాలెం పంచాయతీ దేవలం పల్లెపాలెం నుంచి మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు అవనిగడ్డ వెంకట్రావు, అవనిగడ్డ పున్నయ్య, అయిల సుబ్బయ్య, సంకె నాగరాజు, గొల్లపోతు నారాయణ, గొల్లపోతు సుబ్బారావుతో పాటు 20 కుటుంబాలు, బింగినపల్లి నుంచి నూకసాని వీర ప్రసాదు, నూకసాని ప్రసాదు, చప్పిడి గోపి, సన్నెబోయిన నరసింహారావు, మంచాల మాలకొండయ్య, నూకసాని శివకోటయ్య, మక్కె శింగయ్య, పాకల శ్రీనివాసులు, పాకల మహేష్, పాకల పెద్ద వెంకటేశ్వర్లు, పాకల చిన్న వెంకటేశ్వర్లుతో పాటు 30 కుటుంబాలు, పాకల పంచాయతీ చెల్లెమ్మగారి పట్టపుపాలెం నుంచి వాయిల వెంకటేశ్వర్లు, వాయిల పోలయ్య, కటారి యాకోబు, కాటం బాబులు, వాయిల శ్రీను, వాయిల తిరుపతి, వాయిల రవి, వాయిల చంద్ర, వాయిల చెల్లెయ్య, వాయిల తిరుపతి, వాయిల జనార్ధన్, వాయిల శ్రీను, వాయిల కనకయ్యతోపాటు 20 కుటుంబాలు పార్టీలో చేరాయి. బీజేపీ జిల్లా కార్యదర్శిగా ఉన్న సింగరాయకొండ వాసి అడుసుమల్లి ప్రియారాధిక ఆ పార్టీని వీడి మంత్రి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ.. వీరందరినీ కుటుంబ సభ్యులుగా చూసుకుంటానని, వైఎస్సార్ సీపీ బీసీలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మన్నేరులో చేపల వేట సాగించేందుకు ఊళ్లపాలెం గ్రామ మత్స్యకారులు ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నారని, ఎమ్మెల్యే స్వామి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో తాను పరిష్కరించానన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యే స్వామి ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. కొండపి నియోజకవర్గం మొత్తం అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ, పార్టీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి, ఊళ్లపాలెం ఉప సర్పంచ్ కాళహస్తి వెంకారెడ్డి, పాకనాటి సుబ్బారెడ్డి, బింగినపల్లి ఉప సర్పంచ్ బల్లెల ప్రభాకర్‌రెడ్డి, కుర్రు ప్రసన్నకుమార్, ఎంపీటీసీలు గోళ్లమూడి అశోక్‌రెడ్డి, ఏపూరి శ్రీనివాసులు, కొండూరి అంకయ్య, కేశవర పు కృష్ణారెడ్డి, వాయిల బుజ్జమ్మ, వాయిల తాతయ్య, వాయిల కళ్యాణ్, వాయిల రాంబాబు, కుర్రి నరసింహారావు, నూకసాని మురళి తదితరులు పాల్గొన్నారు.



బింగినపల్లి గ్రామస్తులు..

వైఎస్సార్ సీపీలో 100 కుటుంబాలు చేరిక



దద్దాల నారాయణ యాదవ్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న టీడీపీ కార్యకర్తలు

కనిగిరి రూరల్: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. పట్టణంలోని పదో వార్డు అర్బన్ కాలనీలో సుమారు 100 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో సోమవారం రాత్రి చేరారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలను అందచేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దేనని కొనియాడారు. చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్‌లు మోసపూరిత మాటలు, వాగ్దానాలతో మళ్లీ మీ దగ్గరకు వస్తున్నారని ఘాటుగా విమర్శించారు. పట్టణంలోని అర్బన్ కాలనీకి చెందిన సుమారు 100 కుటుంబాలు కోఆప్షన్ సభ్యుడు చింతం శ్రీనివాసుల యాదవ్, ముక్కు శ్రీనివాసుల రెడ్డి, ఎస్‌డీ నన్నేసా, బైనబోయిన తిరుపతయ్యల ఆధ్వర్యంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ తనకెంతో ఆదరణ ఇచ్చిన అర్బన్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, చింతం శ్రీనివాసుల యాదవ్, దాసరి మురళీ, కటికల వెంకట రత్నం, మూలే గోపాల్‌రెడ్డి, షఫీ, పెన్నా ఏడుకొండలు, సయ్యద్ రసూల్, దాదిరెడ్డి మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా పృథులగిరి రోడ్డు నిర్మాణం



రహదారి నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎంపీపీ వెంకటరెడ్డి

మద్దిపూడి: జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన పృథులగిరి లక్ష్మీనృసింహస్వామి తారురోడ్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ పనులను ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు, మద్దిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి సోమవారం పరిశీలించారు. మద్దిపూడి బస్టాండ్ నుంచి పృథులగిరి మెట్ల పక్క మార్గం గుండా యానాది కాలనీ వరకు 10.950 కి.మీ పొడవున రూ.8.50 కోట్ల ఆర్‌డీఎఫ్ నిధులతో ఈ రోడ్డు నిర్మిస్తున్నారు. ఈ రహదారిలో మొత్తం 11 కల్వర్టులు ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీపీ పేర్కొన్నారు. పృథులగిరి తిరునాళ్ల నాటికి పనులు పూర్తవుతాయని చెప్పారు. ఆయన వెంట సర్పంచ్ కె.భాస్కర్, ఇనుకొల్లు మాదిరెడ్డి, ఈదుమూడి ప్రసాదు, సైట్ ఇంజినీర్ యాదాల కేశవులు ఉన్నారు.

విద్యార్థులకు గుణాత్మక విద్యనందించాలి

సీఎస్‌పురం(పామూరు): విద్యార్థులకు గుణాత్మక విద్యనందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ రాజాల కొండారెడ్డి అన్నారు. సీఎస్‌పురం వడ్డెపాలెం పాఠశాలను తనిఖీచేసి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. ప్రాథమిక స్థాయినుంచే సాల్ట్ పథకంలో భాగంగా టీచ్‌టూల్, టీపీడీ విధానం, టోఫెల్ వంటి అంశాలలో శిక్షణ ఇస్తామన్నారు. మంగళవారం నుంచి 9 రోజులపాటు టీచ్ టూల్ విధానం శిక్షణ కార్యక్రమాలు ఉన్నాయని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను చక్కగా విద్యార్థులకు బోధించాలన్నారు. బడిబయట పిల్లలు లేకుండా చూడాలని నూరుశాతం నమోదుకు కృషిచేయాలని ఎంఈఓ ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం స్థానిక భవిత కేంద్రాన్ని ఆయన క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థుల హాజరును పరిశీలించి ఎవ్వరు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన విద్యార్థులు హాజరయ్యేలా చూడకపోతే చర్యలు తీసుకుంటామని కేంద్రంలో పనిచేస్తున్న సహిత విద్య ఉపాధ్యాయులను హెచ్చరించారు. ఇద్దరు ఉపాధ్యాయులు, ఒక ఆయా ఉన్నా విద్యార్థులు ఎవ్వరు రాకపోవడం ఏంటని ప్రశ్నించారు. వారంలోగా కనీసం 10 మంది హాజరయ్యేలా చూడాలని వారిని ఆదేశించారు.

15న సర్వసభ్య సమావేశం

పీసీపల్లి: మండల పరిషత్ సమావేశం ఈ నెల 15న గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అత్తాల జపన్య అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

డాక్టర్ గురుబ్రహ్మంకు ఘన నివాళి



గురుబ్రహ్మం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: సేవాతత్పరుడు దివంగత డాక్టర్ చప్పరం గురుబ్రహ్మం అని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక సుగుణా వతమ్మ సెంటర్‌లోని విశ్వోదయ నర్సింగ్ హోమ్‌లో సోమవారం చప్పరం గురుబ్రహ్మం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ గొప్ప మానవతావాదిగా, పేదలకు ఎల్లప్పుడు తన వంతు సాయం అందించిన గురుబ్రహ్మం చిరస్మరణీయుడని కొనియడారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు చిలకల శివరామిరెడ్డి, ఎస్‌కే నాయబ్ రసూల్, థెరిస్సా సేవాసమితీ అధ్యక్షుడు ఎస్ఎన్ రసూల్, నాయకులు ఒలేటి వెంకట్రామయ్య, అద్దంకి బాలరంగయ్య, దరిశి వెంకట సుబ్రహ్మణ్యం, ద్రోణాదుల చెంచులు, చెరుకూరి వెంకట నారాయణ, ఎస్‌కే మన్సూర్, ఎస్‌కే సమద్, వాగిచర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు 10 ఫిర్యాదులు

కందుకూరు: కందుకూరు పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన, డయల్ యువర్ కమిషనర్‌కు 10 ఫిర్యాదులు అందినట్లు కమిషనర్ కేవీ.కృష్ణారెడ్డి తెలిపారు. ప్రతి సోమవారం జరిగు స్పందన, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయండి



లింగసముద్రం- 2 సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న లబ్ధిదారులు

లింగసముద్రం: సచివాలయాల్లో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని డిప్యూటీ తహసీల్దార్ టి.ప్రసాద్ అన్నారు. మండలంలో 13 గ్రామ సచివాలయాల్లో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ కార్యక్రమం జరుగుతుందన్నారు. మండలంలో 841 మంది లబ్ధిదారులు ఉండగా సోమవారానికి 715 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్లు పూర్తి చేసినట్లు చెప్పారు. రిజిస్ట్రేషన్ చేయించుకొని లబ్ధిదారులు తమ సమీపంలోని గ్రామ సచివాలయంలో తమకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

గుడ్లూరు: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను మండలంలోని పరకొండపాడు గ్రామంలో పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం... గ్రామ సమీపంలో ఉన్న మన్నేరు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం అందుకున్న ఎస్సై లక్ష్మణరావు దాడి చేసి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్‌పై కేసు నమోదు చేసిన ఎస్సై పేర్కొన్నారు.

ఆరుగురు జూదరుల అరెస్టు

గుడ్లూరు: కోడి పందెల స్థావరంపై దాడి చేసి ఆరుగురు జూదరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన మండలంలోని కర్లపాలెంలో ఆదివారం రాత్రి జరిగింది. కర్లపాలెం వద్ద సరుగుడు తోటల్లో కోడి పందేలు నిర్వహిస్తున్నారని సమాచారం అందుకున్న ఎస్సై లక్ష్మణరావు సిబ్బందితో దాడి చేసి ఆరుగురు జూదరులను అదుపులోనికి తీసుకొని మూడు కోళ్లను, రూ.5వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి కందుకూరు కోర్టులో హాజరుపర్చనున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

పీసీపల్లి: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంఈఓ శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని పెదవరిమడుగు పాఠశాలలో దాతల సహకారంతో సోమవారం మొక్కలు నాటారు. దాదాపు రూ.15 వేల విలువైన మొక్కలు అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే మొక్కలు నాటడం అలవర్చుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి దాతలు సహకరించడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ నరసింహం, పాఠశాల ఉపాధ్యాయులు స్వర్ణ రమణయ్య, మాధవరావు, రంగనాయకులు, గ్రామస్తులు మొక్కలు నాటారు. అనంతరం స్వర్ణ రమణయ్య రూ.10వేలు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ నరసింహ రూ.10వేలు, పాఠశాలలో మసూర బియ్యం కోసం స్వర్ణ రమణయ్య రూ. 10వేలు, మొతుకూరు బ్రహ్మయ్య రూ.5వేలు అందించారు.

నేడు ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని రేగులచలక సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ సందిరెడ్డి మురళి తెలిపారు. వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

హనుమంతునిపాడు: మండలంలోని దాసరిపల్లిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కె.లలిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో కార్పొరేట్ వైద్యులతో వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అరుణాచల యాత్రకు ఆర్టీసీ బస్సులు

కందుకూరు: మాఘ పౌర్ణమి సందర్భంగా కందుకూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో నుంచి అరుణాచల యాత్రకు ఈ నెల 22వ తేదీ సాయంత్రం 8గంటలకు అరుణాచలానికి సూపర్ లగ్జరీ బస్ బయలుదేరుతుందని మేనేజర్ పెద్దన్నశెట్టి తెలిపారు. ఈ యాత్ర కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, అరుణాచలం గిరి ప్రదక్షిణ, విష్ణుకంచి, శివకంచి, తిరుత్తిని వంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకోవచ్చన్నారు. టికెట్ ఒకరికి భోజనంతో కలుపుకొని రూ.2600 నిర్ణయించినట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 7382889870 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.